**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 63 శనివారం, జూన్ 1, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


## బర్డ్‌ఫ్లూపై రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా లేదా బర్డ్ ఫ్లూపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు నాలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ లక్షణాలను గుర్తించింది. ఏపీలోని నెల్లూరు, మహారాష్ట్రలోని నాగపూర్, కేరళలోని అలప్పుజ, కొట్టాయం, ఝార?ండ్‌లోని రాంచీలలో దాని వ్యాప్తిని గుర్తించినట్లు కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో పౌల్ట్రీలు, ఇతర పక్షులకు సంబంధించి అసాధారణ మరణాలు సంభవించడంపై అప్రమత్తంగా ఉండాలని, ఆ విషయాన్ని వెంటనే పశుసంవర్ధక శాఖకు తెలియజేయాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. అత్యంత వేగంగా వ్యాప్తి చెందే ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా మానవులకూ సోకే ఆస్కారం ఉందని హెచ్చరించింది. ఈ వ్యాధి సంక్రమణను నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొంటూ మే 25న ఎన్సీడీసీ, కేంద్ర పశుసంవర్ధక శాఖలు కలిసి సంయుక్తంగా జారీ చేసిన ప్రకటనలో వెల్లడించాయి. యాంటీవైరల్ ఔషధాలు,



పీపీఈ కిట్లు, మాస్కులు అందుబాటులో ఉండాలని పేర్కొంది. ఇన్‌ఫెక్షన్ సోకిన పక్షులను వధించే వారితోపాటు పర్యవేక్షకుల నుంచి క్రమంగా నమూనాలు తీసుకొని పరీక్షలు నిర్వహించాలని తెలిపింది.

## టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రాజీనామా

హైదరాబాద్: తెలంగాణలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు తన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. సహకార సంఘంలో కొంత మంది కాంగ్రెస్‌లో చేరిన కారణంగానే తాను ఈ పదవిలో కొనసాగలేనని



చెప్పుకొచ్చారు. ఇక, తన రాజీ నామా అనంతరం రవీందర్ రావు మీడియాతో మాట్లాడుతూ..'ఇన్ని రోజులు నాకు అండగా ఉన్నవారికి ధన్యవాదాలు. సహకార సంఘంలో కొంత మంది ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కానీ, నేను ఇంకా ఈ పదవిలో కొనసాగలేను. అందుకే రాజీనామా చేస్తున్నాను. 2015లో రాష్ట్ర సహకార బ్యాంకు ఆవిర్భావం జరిగింది. రాష్ట్ర సహకార బ్యాంకులో డైరెక్టర్లు పార్టీలు మారారు. విశ్వాసం కోల్పోయిన చోట ఉండవద్దని నేను నిర్ణయం తీసుకున్నాను. టెస్కాబ్ చైర్మన్‌గా నేను, వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి పదవులకు రాజీనామా చేస్తున్నాం. గత తొమ్మిది సంవత్సరాలుగా సహకార వ్యవస్థలో ప్రగతి జరిగింది. రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షుడిగా నేను తొమ్మిది సంవత్సరాలుగా ఉన్నాను. తెలంగాణ సహకార వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అనుసరించాలని నీతి ఆయోగ్ చెప్పింది. తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకుకు అనేక అవార్డులు వచ్చాయి. ఈ ప్రభుత్వ విధానాలు అందరికి బాగుండేలా ఉండాలి. సహకార వ్యవస్థలో మేము రిటైర్డ్ అధికారులను పెట్టలేదు. నేను నా ఇష్టం వచ్చినట్లు ఎవరికీ పదవులు ఇవ్వలేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావుకు కొద్ది రోజుల క్రితమే టెస్కాబ్ డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణం నోటీసులు ఇచ్చారు.



## 75 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్: విత్తనాల సరఫరాను పర్యవేక్షించడానికి జిల్లా కలెక్టర్లు విస్తృతంగా పర్యటించా లని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. గత ఏడాది పచ్చిరొట్ట విత్తన విక్ర యాలు 26,997 క్వింటాళ్లు ఉండగా.. ఈ ఏడాది 58,565 క్వింటాళ్లు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 75 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అందు బాటులో ఉంచామని స్పష్టం చేశారు. శు క్రవారం వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ల కలెక్టర్లతో మంత్రి మాట్లాడి విత్తన పంపిణీపై ఆరా తీశారు. గతేడాది 1,000 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు పంపిణీ అయితే.. ఈ ఏడాది 1,800 క్వింటాళ్ల విత్తనాలు అందు బాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు వివరించారు. రైతు లు కోరుతున్న ఓ కంపెనీ పత్తి విత్తనాల విషయంలో 30 వేల ప్యాకెట్లు అదనంగా ఇవ్వడానికి ఆ కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసిందని తెలిపారు. ఎక్కువ కౌం టర్లు ఏర్పాటు చేసి రైతులకు సకాలంలో విత్తనాలు అందేలా చూస్తామని మంత్రికి వివరించారు.

## గొర్రెల స్కీం కుంభకోణంలో కీలక అరెస్టులు

### అప్పటి మంత్రి ఓఎస్డీ కల్యాణ్, పశుగణాభివృద్ధి సంస్థ సీఈఓ రాంచందర్‌లను కోర్టులో హాజరుపర్చిన ఏసీబీ అధికారులు.. రూ.2.10 కోట్ల నిధుల గోల్‌మాల్‌పై ఏసీబీ ఆరా

హైదరాబాద్: గొర్రెల పంపిణీ పథకం కుంభకోణం కేసులో ఏసీబీ అధికారులు కీలక నింది తులను అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ సీఈఓ, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంస్థ మాజీ ఎండీ సబావత్ రాంచందర్, అప్పటి పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఓఎస్డీగా పనిచేసిన గుండమరాజు కల్యాణ్ కుమార్‌లను శుక్రవారం ఏసీబీ ప్రత్యేక న్యాయ స్థానంలో హాజరుపరిచారు. సబావత్ రాంచందర్‌ను ఏ%-%9గా, కల్యాణ్‌గా ఏ%-%10గా ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. నిందితులను జ్యుడీ షియల్ రిమాండ్‌కు తరలించారు.

### ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని ఆదేశాలు

నిందితులిద్దరూ నిబంధనలు తుంగలో తొక్కి, గొర్రెల సేకరణ ప్రక్రియ ప్రైవేటు వ్యక్తులు, బ్రోకర్లకు అప్పగిస్తూ అన్ని జిల్లాల పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్లు, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గొర్రెల కొనుగోలు పేరిట ప్రభుత్వ సొమ్మును ప్రైవేట్ వ్యక్తులకు చేరేలా చేశారని ఏసీబీ అధి కారులు తమ దర్యాప్తులో గుర్తించారు. గొర్రెల కొనుగోలుకు సంబంధించి ఏపీ రైతులకు ఇవ్వాల్సిన మొత్తం రూ.2.10 కోట్ల మేర నిధులు కాంట్రాక్టర్ల ఖాతాల్లోకి దారి మళ్లించినట్టు ఏసీబీ అధికారులు ఇప్పటికే ఆధారాలు సేకరించారు. ఈ కుంభకోణంతో సంబంధమున్నట్టు లభించిన ఆధారాల మేరకు ఏసీబీ అధికారులు ఫిబ్రవరిలో కామారెడ్డి జిల్లా ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవి, మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవసాయి, రంగారెడ్డి జిల్లా గ్రౌండ్‌వాటర్ ఆఫీసర్ పసుల రఘుపతిరెడ్డి, నల్లగొండ వయోజనవిద్య డిప్యూటీ డైరెక్టర్ సంగు గణేష్‌లను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత మార్చి లో పశు



సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ పి కృష్ణయ్యలను అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులు గా ఉన్న కాంట్రాక్టర్లు మొయినుద్దీన్, అతడి కుమారుడు ఇక్రమ్ పరారీలో ఉన్నారు.

### గొర్రెల కుంభకోణం అసలు కథ ఇదీ

బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం పెద్ద ఎత్తున చేపట్టింది. అయితే ఈ పథకం అమలులో నిధులు దారి మళ్లించడంపై అందిన ఫిర్యాదులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీని రంగంలోకి దింపింది. వాస్తవానికి ఏపీ రైతులు ఫిర్యాదుతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రంగారెడ్డిజిల్లా మంచాల ప్రాంత లబ్ధిదారు లకు గొర్రెలు పంపిణీ చేసేందుకు ఏపీలోని పల్నాడు జిల్లా అంగలూరుకు చెందిన 18 మంది గొర్రెల సరఫరాదారులను సంప్రదించారు. ఆ తర్వాత పశువైద్యశాఖ అధి కారులు రవి, ఆదిత్యకేశవసాయితోపాటు కాంట్రాక్టర్లు మొయినుద్దీన్, ఇక్రమ్ కలిసి 133 మంది లబ్ధిదారులను తీసుకెళ్లి 133 యూనిట్లను ఒక్కో యూనిట్ రూ.1.58 లక్షల చొప్పున కొనుగోలు చేశారు.



## ఫోన్ ట్యాపింగ్‌లో కీలక వ్యక్తుల అరెస్టు ఎప్పుడు: ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దోషులకు శిక్ష పడేవరకు బీజేపీ పోరాటం చేస్తుందని, ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని బీజేపీ సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండాలంటే ఫోన్ ట్యాపింగ్ సీబీఐకి అప్పగించాల్సిందేనన్నారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద శుక్రవారం జరిగిన ధర్నాలో లక్ష్మణ్ మాట్లాడారు. 'కాంగ్రెస్ మోసాన్ని గ్రహించి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మరోసారి ప్రజలు పట్టం కడ్తారు. తెలంగాణలో కాంగ్రెస్ కంటే అత్యధిక ఎంపీ సీట్లు సాధిస్తాం. కేసీఆర్ అవినీతిని అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పదే పదే ప్రస్తావించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాళేశ్వరం, ధరణి పేరుతో దోచుకున్నదాన్ని కక్కిస్తాం అన్నారు. కేసీఆర్ అవినీతి, కుంభకోణాల మీద రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారాన్ని శాశ్వత పరుచుకునేందుకు నిఘా వ్యవస్థను కేసీఆర్ దుర్వినియోగం చేశారు. ఉప ఎన్నికల్లో ఓటర్లను కొనుగోలు చేయడానికి, ప్రత్యర్థులను దెబ్బ కొట్టడానికి ఫోన్ ట్యాపింగ్ వాడారు. అరెస్ట్ అయిన వాళ్ళు వాంగ్మూలం ఇచ్చినా మిగిలిన వారిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. టెలికాం రెగ్యులేటరీ నిబంధనలకు భిన్నంగా, కేంద్రం అనుమతి లేకుండా కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. తాను కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడినని చెప్పుకున్న రేవంత్‌రెడ్డి ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకుందా..? రేవంత్ రెడ్డికి ఏ మాత్రం పౌరుషం ఉన్నా.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితులను శిక్షించాలి. రేవంత్ రెడ్డి కుర్చీ కోసం అధిష్టానానికి లొంగిపోతారా స్పష్టం చేయాలి. బీజేపీ సీనియర్‌నేత బీఎల్ సంతోష్ మీద కేసీఆర్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టింది. లిక్కర్ కేసు నుంచి కవితను తప్పించడం కోసమే బీజేపీ నేతలపై కేసులు పెట్టడం దుర్మార్గం. బీఆర్ఎస్ నీచ రాజకీయాలకు పాల్పడింది. బీఆర్ఎస్ నేతలను ఏ మాత్రం కాపాడినా రేవంత్ రెడ్డికి కూడా అదే గతిపడుతుంది'అని లక్ష్మణ్ హెచ్చరించారు.

## మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా చూపి అప్పులు తెచ్చారు: పురందేశ్వరి

### రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన బీజేపీ బృందం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరాలు కోరుతూ గవర్నర్ కు వినతి



ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి ఈ రోజు రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరాలు కోరుతూ... గవర్నర్ కు 13 అంశాలతో వినతిపత్రం అందించినట్టు వెల్లడించారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అడ్డగోలుగా అప్పులు తెచ్చారని పురందేశ్వరి వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి పథకం కింద వచ్చిన నిధులను దారిమళ్లించారని అన్నారు. గ్రామాల్లో పనులు చేసిన సర్పంచ్ లకు బిల్లులు చెల్లించలేదని తెలిపారు. ఆఖరికి, మద్యం అమ్మకాలపై భవిష్యత్ లో వచ్చే ఆదాయాన్ని కూడా చూపి అప్పులు చేశారని పురందేశ్వరి ఆరోపించారు. కార్పొరేషన్ల వారీగా చేసిన అప్పులు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లు వివరాలు తెలిపేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్ ను కోరామని వెల్లడించారు.

## ఎల్లుండి లొంగిపోతున్నా.. మీరంతా జాగ్రత్త: సీఎం కేజ్రీవాల్

ఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంత బెయిల్ గడువు ఎల్లుండి (ఆదివారం)తో ముగుస్తుంది. ఆరోజే కేజ్రీవాల్ తిరిగి తీహార్ జైలులో లొంగిపోనున్నారు.సుప్రీం కోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ గడువు ముగుస్తుండటంతో తాను లొంగిపోతున్నట్లు సీఎం కేజ్రీ వాల్ ప్రజలకు తెలియజేశారు.ఈ క్రమంలో తన కుటుంబానికి మద్దతుగా నిలవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. నిరంకు శత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొగసాగుతుందని కేజ్రీవాల్ ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. లోక్ సభ ఎన్నికల కోసం సుప్రీంకోర్టు నాకు 21 రోజుల మధ్యంతర బెయిల్ ఇచ్చింది. రేపటికి 21 రోజులు పూర్తవుతుంది. ఎల్లుండి నేను తీహార్ జైలులో లొంగిపోతున్నా. ఈసారి నన్ను ఎన్ని రోజులు ఎప్పటి వరకు జైల్లో ఉంచుతారో తెలీదు. దేశాన్ని నిరకుశత్వం నుంచి బయటకు తీసుకెళ్ళేందుకు జైలుకి వెళ్తున్నాను. నన్ను మాట్లాడనియకుండా భయపెట్టడానికి అనేక విధాలుగా ప్రయత్నించారు. నేను జైలులో ఉన్నప్పుడు నాకు మందులు ఇవ్వలేదు.



## జూనియర్ కళాశాల ఏర్పాటు ఇంకెప్పుడు..?

### మండలంలో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

### అభివృద్ధిని నోచుకోని శంకరపట్నం మండలం

### పలుమార్లు వినతులు ఇచ్చిన పట్టించుకోని పాలకులు

### ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్



జన సముద్రం న్యూస్ శంకర పట్నంమే 31:శంకరపట్నం మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పలుమార్లు వినతులు ఇచ్చిన పాలకులు పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్ అన్నారు.ఆయన మాట్లాడుతూ.. శంకరపట్నం మండల అభివృద్ధికి నోచుకోలేదని మండలంలో జూనియర్ కళాశాల మరియు గురుకుల హాస్టల్ ను మంజూరు చేయాలని గత ప్రభుత్వ ఎమ్మెల్యే ను మరియు ప్రస్తుత ఎమ్మెల్యే ను కోరడం జరిగిందని కాని ఇప్పటివరకు సరైన స్పందన లేదని శంకరపట్నం మండల కేంద్రంలో సుమారు 25 గ్రామాల నిరుపేద విద్యార్థులు పదవతరగతి ఆపై చదువులకు దూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని సారిగా బస్సులు అందుబాటులో లేకుండా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత ప్రభుత్వం వల్ల విద్యార్థులకు ఏ మాత్రం ప్రయేజనం జరగలేదని విద్యార్థులను విస్మరించిన ప్రభుత్వం బిఆర్ఎస్ అన్ని ఇప్పుడు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు పట్టించుకోవాలని ఇప్పుడున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే గారు స్పందించి మండలంలో జూనియర్ కళాశాల మరియు గురుకుల హాస్టల్ ను మంజూరు చేయాలని కనకం సాగర్ కోరారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.



## జూన్ 3 నుండి జూన్ 9 వరకు బడిబాట కార్యక్రమం

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో నూతన విద్య సంవత్సరం ప్రారంభం సందర్భంగా తేదీ 3.6.2024 నుండి 19.6.2024 వరకు బడిబాట కార్యక్రమం జరుగనుందని. ఇందులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోనుటకు గాను ప్రభుత్వ పరంగా విద్యార్థులకు అందుచున్న ఉచిత పుస్తకాలు, నోటేబుక్స్, వర్కుబుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలతో పాటు పాఠశాలలలో గల మౌలిక సదుపాయాలను విద్యార్థుల తల్లిదండ్రులు కు వివరించుటకు గాను నేడు మండల స్థాయి విద్యకమిటి అవగాహన సమావేశం జరిగిందిఈ రోజు బడిబాట కార్యక్రమం పైన మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం జరిగిందిఈ కార్యక్రమం లో ఎమ్మార్వో  ఎంపీడీవో, ఎంఈఓ, ఏపిఎం ,ఎంపీఓ, లతో పాటు ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఐకేపీ సీసీలు తదితరులు పాల్గొన్నారు .

## ఏడుపాయల ఆలయ ఈఓ గా వినోద్ రెడ్డి



జన సముద్రం న్యూస్ , మే 31, (పాపన్నపేట) తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని మాత అమ్మవారి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా వినోద్ రెడ్డి ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన వినోద్ రెడ్డిని ఏడుపాయలకు బదిలీ చేసినట్లు తెలిసింది. వినోద్ రెడ్డి గతంలో రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన బాసర పుణ్యక్షేత్రం, సికింద్రాబాద్ గణేష్ దేవాలయ ఆలయ కార్యాలయంలో గతంలో పనిచేసి ఉత్తమ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విశేష ప్రశంసలు అందుకున్నారు. ఏడుపాయల్లో ఆలయ ఈవోగా పనిచేసిన పి మోహన్ రెడ్డి మే 31 తో పదవి విరమణ పొందడంతో ఏడుపాయల గ్రేడ్ వన్ ఈఓ గా డిప్యూటీ కమిషనర్ స్థాయి వినోద్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది .ప్రస్తుతం కొండగట్టు మహా జాతర జరుగుతున్న దృష్ట్యా జాతర ప్రత్యేక స్పెషల్ ఆఫీసర్ గా వినోద్ రెడ్డి విధుల్లో ఉన్నారు. కొండగట్టు జాతర ముగిసిన అనంతరం ఏడుపాయల ఆలయ ఈఓ గా త్వరలో వినోద్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నట్టు తెలిసింది.



## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి

### ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మొత్తం విద్యార్థులను జాయినింగ్ చేయించాలి

జన సముద్రం న్యూస్ మునగాల మండల ప్రజా పరిషత్  కార్యాలయం మునగాల లో శ్రీ గౌరవ మధుసూదన రాజు  పి డి  డి ఆర్ డి ఓ సూర్యాపేట  ఆధ్వర్యంలో  బడి బాట కార్యక్రమం మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ల పైన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఇందులో అమ్మ అదర్ష పాఠశాల లో పనులు త్వరగా పూర్తి చేయాలని మరియు ప్రభుత్వ పాఠశాల లో ఎక్కువ మొత్తం లో విద్యార్థులను జాయిన్ చేయించాలి. ప్రభుత్వం ఉచితంగా సప్లై  చేస్తున్న డ్రెస్, బుక్స్, నోట్ బుక్స్ ఇతర సౌకర్యాలు మరియు ఉన్నత చదువులు చదువు కున్న టీచర్లు ఉంటారని తద్వారా విద్యార్దులు చదువు, జ్ఞానం పెరుగుతుంది అనే విషయం తెలుపాలి. ఇట్టి కార్యక్రమానికి శ్రీమతి శిరీష, ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి జి.ప్ర.ప సూర్యాపేట , మండల తహశీల్దార్ వి .ఆంజనేయులు , మండల పంచాయతీ అధికారి ఎన్.భూపాల్ రెడ్డి , పర్యవేక్షకులు శ్రీమతి డి.విజయ లక్ష్మి , జడ్పీ హెచ్ ఎస్  హెచ్ ఎం రాజు, ఏ ఈ సత్య నారాయణ, శ్రీనివాస్ లు, ఏ పి ఎం  నగేష్ అందరూ హెడ్ మాస్టర్లు , అందరూ పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘం లీడర్లు, %జు+టా% సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఉపాధి హామీ పథకంలో కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నారీ ఐలయ్య



దామరచర్ల మండలం.మే 31.(జనసముద్రం న్యూస్):వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై దామరచర్ల ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు,అనంతరం నారీ ఐలయ్య మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తూ కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ పనిలో కఠిన నిబంధనలు పెట్టి వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా చేస్తుందని విమర్శించారు,అలాగే బెంగాల్,ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం రద్దు చేసిందని  కేంద్ర ప్రభుత్వం 333 జీవో తెచ్చి ఉదయం సాయంత్రం ఫోటో అప్లోడ్ చేయాలని కూలీల జాబు కార్డు,ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ ఫోన్ నెంబర్లను ఆన్ లైన్ లింక్ చేయాలని కొత్త కొత్త నిబంధనలు పెట్టడం కార్మికులకు ఉపాధి లేకుండా చేయడమే అన్నారు,ఉపాధి కల్పించడానికి తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కొలతలు పెట్టి కొత్త నిబంధనలు తెచ్చి కూలీ కూడా గిట్టకుండా చేస్తున్నారని అన్నారు,ప్రభుత్వం నిర్ణయించిన 300 రూపాయలు ఏ గ్రామంలో ఇవ్వటం లేదని పెరిగిన ధరలతో పోల్చుకున్నప్పుడు రోజుకూలీ కనీసం 600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు,వ్యవసాయంలోకి అనేక రకాలైన యంత్రాలు ప్రవేశించడంతో పని దినాలు తగ్గిపోయాయని తద్వారా వలస బాట పట్టాల్సిన దుస్థితి ఏర్పడుతుంది కాబట్టి కూలీలను ఆదుకోవాలంటే సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు,వారం వారం పే స్లిప్పులు ఇచ్చి చేసిన పనికి డబ్బులు ఇవ్వాలనీ రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్ ను పునరుద్ధరించాలనీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన టెంటు,మంచినీళ్లు,మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలనీ ఉపాధి కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని పని ప్రదేశంలో వడదెబ్బకు గానీ ఇతర ప్రమాదాలతో చనిపోతే 20 లక్షలు ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇల్లుట్ల సైదులు,జిల్లా ఉపాధ్యక్షులు గుడ్డ బాల సైదులు,జిల్లా కమిటీ సభ్యులు పెంటమల్ల సుకన్య,మండల కార్యదర్శి అందుగుల హనుమంతు,గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మాలోతు వినోద్ నాయక్,సిఐటియు మండల కన్వీనర్ దయానంద్ పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ను సస్పెండ్ చేయాలి

### విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 31  అన్ని కుల సంఘాలు విద్యార్థి సంఘాలు ఏకమవుదాం లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్  జిల్లా కలెక్టర్ కార్యాలయంలో  ను కలిసి గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతు, గిరిజన ఉద్యోగులను కారణం లేకుండా విధుల నుండి తొలగిస్తున్న, జిల్లా విద్యాశాఖ మరియు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును వెంటనే సస్పెండ్ చేపిస్తూ విధుల నుండి తొలగించిన గిరిజన ఉద్యోగులను వెంటనే తిరిగి విధులలోకి తీసుకోవాలని మరియు జిల్లాలో విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూమహబూబాబాద్ అది పెద్ద గిరిజన జిల్లా ఈ గిరిజన జిల్లాలో అత్యధిక ఉద్యోగులు గిరిజనులు ఉన్నందున అగ్రకులానికి చెందిన డీఈవో నిమ్న జాతికి చెందిన గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతూ వారిని మానసికంగా వేధిస్తూ నోటికి వచ్చినట్టు దురుసుగా మాట్లాడుతూ గిరిజన ఉద్యోగులను విధుల నుండి తొలగించిన విషయంపై గత కొన్ని రోజుల నుండి ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన కూడా జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ గిరిజన జిల్లాలో విద్యాభివృద్ధి లేకుండా ఉన్నత విద్య కోసం ఇక్కడ ఉన్న గిరిజన ప్రజలు పక్క జిల్లా అయిన ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ ఈ గిరిజన జిల్లాలో మాత్రం పాఠశాలలలో, కళాశాలలో వేల లో, లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్న కూడా ఫలితాలు ఉన్నత స్థాయిలో రావడం లేదు. ఇక్కడ ఉన్న డీఈవో మాత్రం అధిక ఫీజుల విషయంలో నియంత్రణ చేయకపోవడం గాక ప్రైవేటు పాఠశాల, కళాశాల యాజమాన్యం ఇచ్చే ఎంగిలి మెతుకులకు ఆశపడి జిల్లాలో విద్యా వ్యవస్థను, విద్యాశాఖను భ్రష్టు పట్టిస్తున్నాడు. ఈ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన ప్రజలు తమ పిల్లల భవిష్యత్తు బాగుపడాలని కష్టపడి వేలు, లక్షలు రూపాయలు ప్రైవేటు పాఠశాల, కళాశాలలకు ఫీజులు చెల్లిస్తే ఫలితాలు అంతంత మాత్రమే వస్తున్నాయి. అదేవిధంగా విద్యాశాఖ జిల్లా కార్యాలయంలో 2017 సంవత్సరం నుండి ఔట్సోర్సింగ్ విధానంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న ధరంసోత్ పార్వతి  అనే గిరిజన మహిళ ఉద్యోగిని డిఇఓ రామారావు మానసికంగా వేధించడం వలన ఆమె స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని కక్ష సాధింపు చర్యగా ఆమెను ఈ విద్యా సంవత్సరానికి ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్టు చెప్పి విధులకు రావద్దని హుకుం జారీ చేశారు. 2023 వ సంవత్సరంలో గూడూరు బ్రాహ్మణపల్లి కేజీబీవీ బాలికల విద్యాలయంలో అకౌంటెంట్గా పని చేస్తున్న గుగులోతు నీలా తన యొక్క ఎటువంటి తప్పు లేకున్నా కూడా ఒక గిరిజన మహిళ ఉద్యోగి అని నెపంతో ఏకంగా టర్మినేషన్ చేయడం జరిగింది అదేవిధంగా గత సంవత్సరంలో గూడూరు మండలంలో ఐదుగురు గిరిజన ఉద్యోగులను విధుల నుండి తొలగించడం జరిగింది ఉద్యోగులు ఎవరైనా చిన్నచిన్న తప్పులు చేసి ఉంటే మేమో రూపంలో కానీ నోటీసు రూపంలో గానీ మందలించడం కాకుండా ఎటువంటి నోటీసులు లేకుండా గిరిజన ఉద్యోగులు అంటేనే విధుల నుండి తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. గత సంవత్సరంలో ఇదే లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ విషయంలో కానీ పర్మిషన్ లేని పాఠశాలల విషయంలో కానీ పర్మిట్లు లేని వాహనాల విషయంలో కానీ చాలాసార్లు విన్నవించిన చర్యలు తీసుకోకుండా, మహబూబాబాద్ గిరిజన జిల్లాలో విద్యాభివృద్ధి జరగకుండా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడు. బీఈడీ పట్టా లేని డీఈవో హెడ్మాస్టర్ లను ఉపాధ్యాయులను పిల్లలను ఏ విధంగా కోఆర్డినేషన్ చేయగలుగుతాడు అని దుయ్యబట్టారు. ఇలాంటి అర్హత లేని మరియు విధులు సక్రమంగా నిర్వహించకుండా అవినీతి, అక్రమాలకు పాల్పడుతు గిరిజనుల పట్ల జాతి వివక్ష చూపుతున్న డిఈఓ రామారావును వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. లేనియెడల మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి అన్ని గిరిజన, ఎస్సీ, బీసీ, మైనారిటీ కుల సంఘాలను మరియు విద్యార్థి సంఘాలను కలుపుకొని వచ్చేనెల జూన్ 10న కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమం చేపడతామని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ తరపున జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్  పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షుడు ధారావత్ రమేష్ నాయక్, టౌన్ అధ్యక్షుడు హతిరాం నాయక్, టౌన్ నాయకులు రాము నాయక్ బాధితురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు




## పొగాకు కాదది పగాకు


### ధూమపానం ప్రాణహననం నేడు నో టొబాకో డే

### పొగాకు ఉత్పత్తులను పూర్తిస్థాయిలో నిషేదించాలి

### ప్రముఖ సామాజికవేత్త, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 31 సరదాగా మొదలయ్యే పొగ త్రాగే అలవాటు వారి జీవితానికే పొగ పెదుతుందని, పొగ త్రాగే వారిలో శ్వాసకోశ వ్యాధులు, లంగ్ క్యాన్సర్లు, గుండె జబ్బులు బారిన పడతారని, పొగాకు కాదది పొగాకు అని ధూమపానంతో ప్రాణహరణం తధ్యమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శుక్ర వారం నాడు జిల్లా కేంద్రంలోని హస్తినాపురి కాలనీలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది కొండ బత్తుల యాదగిరి అధ్యక్షతన జరిగిన నో టొబాకో డే కార్యక్రమానికి చైల్డ్  వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్  ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే ప్రకారం 22 శాతం పురుషులు,  6 శాతం స్త్రీలు ధూమపానం చేస్తున్నారని, ప్రతిరోజు రాష్ట్రంలో పది లక్షల రూపాయలు పొగ రూపంలో ఆవిరి అవుతున్నాయని, మన ఉమ్మడి వరంగల్ జిల్లాలో 8 లక్షల పొగాకు ప్రియులు ఉన్నారని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపాన నిషేధం పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ  ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరింపచేశారు. అనంతరం పాల్గొన్న వారిచే ధూమపానం చేయమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో  తెలంగాణ ఉద్యమకారుడు గుంజే హనుమంతు, మాజీ వార్డ్ మెంబర్ గీసుకొండ శేఖర్,సీనియర్ లెక్చరర్ ఏనుగు తల ఉప్పలయ్య,ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం నాయకులు కేదాసు వాసుదేవ్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఏలేటి రమేష్, ఆరోగ్య మిత్ర సంస్థ ప్రతినిధి సహజ, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆదాయం




యాదాద్రి భువనగిరి జిల్లా(మే.31)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి నిత్య ఖజానాకు శుక్రవారం సమకూరిన ఆదాయ వివరాలు ఆలయ ఈవో భాస్కరరావు వెల్లడించారు.శుక్రవారం భక్తుల సాధారణ రద్దీ కొనసాగింది.అందులో భాగంగా ప్రధాన బుకింగ్ ప్రత్యేక దర్శనాలు ప్రసాద విక్రయాలు సువర్ణ పుష్పార్చన, కళ్యాణకట్ట ,వ్రతాలు,యాద ఋషి నిలయం,కార్ పార్కింగ్,అన్నదాన విరాళాలు,పాత గుట్ట తదితర విభాగాల నుండి మొత్తం కలిపి రూ.39,43,778 ఆదాయం సమకూరినట్లు తెలిపారు.



## పదవి విరమణ చేసిన పి. శ్యామ్ సుందర్ , (ఎస్ఐ ట్రాఫిక్  మహబూబాబాద్ ), కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 31 పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ నుండి ఎస్ఐ వరకు 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేసిన పి. శ్యామ్ సుందర్ , (ఎస్ఐ ట్రాఫిక్  మహబూబాబాద్ )ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ పదవీ విరమణ  పొందిన పి. శ్యామ్ సుందర్ , (ఎస్ఐ ట్రాఫిక్  మహబూబాబాద్ ) ని అభినందించి సన్మాన పత్రం మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా 40 సంవత్సరాల సర్వస్ పూర్తి చేసుకుని కానిస్టేబుల్ నుండి  ఎస్ఐ వరకు పదవోన్నతి పొంది  ఉద్యోగ నిర్వహణలోఅంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు మెమోంటో అందచేశారు. మహబూబాబాద్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని, ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన ఎస్.ఐ శ్యామ్ సుందర్  విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాను ఎస్పీ  అడిగి తెలుసుకున్నారు. “ పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యకి త్వానికి కాదు” అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, టౌన్ సీఐ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివనగర్ మండల కేంద్రంలో బాలుడు అదృశ్యం



సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన బత్తుల హనుమయ్య మేస్త్రి  మనవడు గంట జైపాల్ (13)గత ఆదివారం 10గంటల సమయంలో ఇంట్లో నుంచి ఆడుకోవడానికి వెళ్ళాడు. సాయంత్రం వరకు ఇంటికి రాలేదు ఎంత వెతికిన కూడా ఈరోజు వరకు కనిపించడం లేదు. వాళ్ల బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోని పోలీస్ అధికారులు సదాశివ నగర్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు కావడం జరిగింది. బాలుడు ఆచూకీ ఎవరికన్నా తెలిస్తే 7036111475,9505944948 బత్తుల వెంకటేష్, ఈ నెంబర్లకు ఫోన్ చేయాలని సూచిస్తున్నారు.

# ప్రపంచం పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టం పై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్




జనసముద్రం : మే 31 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )మన ఆరోగ్యానికి తీవ్రంగా హానికరమైన పొగాకు వాడకాన్ని నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పొగాకు వ్యతిరేక దినోత్సవం నేపథ్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రంగంపల్లి మీదుగా కమాన్ వరకు, కమాన్ నుంచి మళ్లీ పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం పొగాకు వ్యతిరేక దినోత్సవం థీమ్ అయిన పొగాకు సంస్థల జోక్యం నుండి పిల్లలను రక్షించడం దిశగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సమస్యల్లో ఒకటి ధూమపానం, పొగాకు వాడకమని అన్నారు. ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు మరెన్నో కారణంగా చాలా మంది ఈ అలవాటును ఎంచుకుంటారని, ఎవరైనా సిగరెట్ తాగినప్పుడు, వారు తమను తాము మాత్రమే కాకుండా చుట్టుపక్కల వారందరికీ హాని చేస్తారని అన్నారు .పొగాకు వాడకం మానవ శరీరంపై అనేక దుష్ప్రభావాలను చూపుతుందని తెలిపారు.పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టం పై అవగాహన కలిగి అందులోని నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టాల ప్రకారం బహిరంగ ప్రదేశాలలో పొగాకు సేవించడం నిషేధమని అతిక్రమించిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే బడుతుందని అన్నారు.విద్యాలయాల చుట్టూ 100 గజముల లోపు పొగాకు సేవనం, ఉత్పత్తులపై అమ్మకం నిషేదమని, అతిక్రమించిన వారిని జరిమానా,18 సంవత్సరాల లలోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తుల అమ్మకం, వారిచే అమ్మించడం నిషేదం ఆని, ప్రతి పొగాకు ఉత్పత్తులపై నిర్ణీత ఆరోగ్య హెచ్చరికలు ఉండవలెననీ, పొగాకు ఉత్పత్తు లో గల నికోటిన్ దాని మోతాదు సూచించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. పొగాకు ఉత్పత్తులు ధూమపానం ద్వారా గాని లేదా నోటి ద్వారా గాని ఏ విధంగా సేవించిన ప్రమాదకరం వీటి వలన క్యాన్సర్ వ్యాదికి గురి అయ్యే అవకాశం ఎక్కవని, అందుకే మన జిల్లా ప్రజలకు పొగాకు వాడకం వలన కలిగే నష్టాలను అర్థం చేసుకొని పొగాకు వాడటం అలవాటు ఉన్నవారు, పొగాకు మానేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.అనంతరం వైద్యారోగ్య సిబ్బందిచే పొగాకు ఉపయోగించం అని, పొగాకు వాడకాన్ని నిరోదించుటకు ప్రేరేపిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమములో ప్రోగ్రామ్ అదికారి (ఎన్.సి.డి)డా. ఆర్. రాజమౌళి, జిల్లా కన్వీనర్ (ఐ.ఆర్.సి.ఎస్) కావేటి రాజగోపాల్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డా. శ్రవణ్, డా. మమత,డా.స్వప్న, యం.ఎల్.హెచ్.పి. లు, డా.అభినయ్, డా. కీర్తన, డా. స్వాతి, యస్. వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో టి. రాజేశం, తిరుపతి రెడ్డి, ఎన్.సి.డి. ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ లు, శ్రీ యం. సాంబయ్య, యం.పి.హెచ్.ఇ.ఒ లు రాగినేడు, రాఘవాపూర్ యం.ఎల్.హెచ్.పి.లు, సూపర్ వైజర్ లు, ఎఎన్ఎమ్ లు ఆశలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జర్నలిస్టులను గుర్తించాలి

## తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా.31మే, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్వీ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమే అని పేర్కొన్నారు.విద్యార్థి సంఘాలు,ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,వ్యాపారస్తులు, కవులు,కళాకారులు,రచయితలు, మహిళా సంఘాలు,ఇలా ఎన్నో సబ్బండ వర్గాలు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిందని అన్నారు. దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర ఉందని తెలిపారు.రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాలు వారు ప్రత్యక్ష పరోక్ష ఉద్యమాల్లో పాల్గొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన జర్నలిస్ట్ లని విషయాన్ని గత ప్రభుత్వం మర్చిపోయిందని,మరోసారి గుర్తు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మర్చిపోవద్దని తెలిపారు.ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం సత్యనారాయణ,మండల కార్యదర్శి శివ,బలరాం రెడ్డి,శ్రీనివాస్,కనకయ్య తదితరులు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



## వ్యవసాయ అగ్రికల్చర్ ఏ ఈ ఓ మల్లారెడ్డిపేట విలేజ్. అధికారి అజయ్ కుమార్ గారు రైతులు విత్తనాల జాగ్రత్తలు అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల జిల్లా జనసముద్రం న్యూస్. ప్రతినిధి మే31మల్లారెడ్డి పెట్ విలేజ్ ఉపాది హామీ కార్మికుల వద్దకు, వ్యవసాయ అధికారి ఏఈవో అజయ్ కుమార్ గారు, నకిలీ విత్తనాల గురించి, జాగ్రత్తలు వివరించడం, జరిగింది విలేజ్ లోని. గవర్నమెంట్, లైసెన్స్ గుర్తింపు ఉన్న షాపుల, వద్దకు వెళ్లి విత్తనాలు, కొనుగోలు చేయవలసిందిగా కోరడం జరిగింది, ప్రజలు విత్తనాలు కొనుగోలు, చేసిన విత్తనాలు యొక్క బిల్లు, రిసెప్ట్ తీసుకోవాల్సింది గా, కోరడం జరిగింది, విత్తనాలు ఎటువంటి ప్రాబ్లం, వచ్చిన. బిల్లు ద్వారా నకిలీ, విత్తనాలు. అమ్మిన షాపులో, లైసెన్స్ కాన్సిల్ చేయడం, జరుగును కఠిన చర్యలు, విధించడం జరుగుతుంది, గవర్నమెంట్ ఆదేశాల మేరకు, ప్రజలు విత్తనాలు కొనుగోలు, జాగ్రత్తలు వహించాలని, కోరడం, జరిగింది,



## హుజురాబాద్ కేంద్రంగా పివి జిల్లాను వెంటనే ప్రకటించాలి .. జిల్లా సాధన జేఏసీ డిమాండ్

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మే 31:హుజురాబాద్ కేంద్రంగా పివి హుజురాబాద్ జిల్లాను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జిల్లా సాధన జేఏసీ స్టీరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం హుజురాబాద్ మునిసిపల్ పార్కులో జరిగింది .ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ బీమోజు సదానందం మాట్లాడుతూ గతంలో హుజురాబాద్ పాత తాలూకా పరిపాలన కేంద్రంగా ఉండేదని హుజురాబాద్ జిల్లా కేంద్రంగా చేసుకొని చుట్టుపక్కల ఉన్న 14 మండలాలను కలుపుకొని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు . 2016లో చేసిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా జరిగిందని కావున రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేస్తున్న జిల్లాల పునర్విభజన పైన చర్చలు జరుగుతున్న నేపథ్యంలో పీవీ నరసింహారావు పేరుతో హుజురాబాద్ జిల్లాగా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాగా ప్రకటించే వరకు జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఐకమత్యంతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు వేల్పుల రత్నం, సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిసెట్టి వెంకట్రాజం, ఆలేటి రవీందర్, కొడిగూటి మొగిలయ్య, తాటిపల్లి రాజన్న, క్యాస రమేష్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల ప్రభాకర్ , రామ్ సారయ్య ,ఇల్లందుల సమ్మయ్య, రామ్ రాజేశ్వర్, మార్త రవీందర్ , బత్తుల రాజలింగం , సందెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన 40 మంది కార్యకర్తలు

యాదాద్రి భువనగిరి జిల్లా మే.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం అంతమ్మ గూడెంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన 40 మంది కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.శివకుమార్,భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ,రాష్ట్ర అధికార ప్రతినిధి సురగంటి రంగారెడ్డి,టౌన్ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్,మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశం,అంతమ్మ గూడెం బూత్ కమిటీ అధ్యక్షులు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## తెలంగాణ అధికారిక చిహ్నాన్ని మారిస్తే ఊరుకునేది లేదు. శివకృష్ణ



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మే 31 బీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నం వెయ్యేండ్ల చరిత్ర కలిగిన సాంస్కృతిక వైభవ చిహ్నాలు అయినటువంటి కాకతీయ కలాతోరణం, ,చార్మినార్ లను తొలగిస్తామని,,అవి రాచరిక పాలనకు చిహ్నాలు అని మాట్లాడటం ముఖ్యమంత్రి హెూదాకి సిగ్గు చేటు అన్నారు..చిహ్నాన్ని మార్చడం అంటే తెలంగాణ అస్తిత్వాన్ని మార్చినట్లేనని బి ఆర్ ఎస్ యూత్ నియోజకవర్గ ఇన్చార్జి పొగరు శివకృష్ణ మండి పడ్డారు. 11,,12 వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించిన అనేకమైన గొలుసు కట్టు చెరువులు,, రిజర్వాయర్ల వల్లే ఈ రోజు తెలంగాణ రైతాంగం బ్రతకగలుగుతుంది.అధికారిక చిహ్నాన్ని మార్చడానికి ఎద్దైన ఒక్క కారణం ఉందో ప్రజల ముందు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు..కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా,,కనీసపు ప్రజల మద్దతు లేకుండా ఏకపక్ష నిర్ణాయాలతో ఇలాంటి దిక్కుమాలిన చర్యలకు పాల్పడితే మరొక ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు.

## 1200 మంది ఆత్మ బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

### తెలంగాణ లోగోను మార్చినట్లు అమరవీరుల కుటుంబాల జీవితాలను మార్చి వెలుగులు నింపాలి.

### నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)



జన సముద్రం జమ్మికుంట మే 31:సమైఖ్య ఆంధ్రుల పాలనలో తెలంగాణకు అన్యాయం చేశారని,నీళ్లు , నిధులు నియామకాలు పై సుదీర్ఘ పోరాటం చేసి స్వరాష్ట్ర తెలంగాణ సాధన కోసం ఆంధ్ర పాలకులతో పోరాడి ఆత్మ బలిదానాలు చేసుకొని అసువులు బాసిన తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు అండగా నిలిచి వారికి ఆదుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సాధనలో సుమారు 1200 మంది బలిదానాలు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన వారి కుటుంబాలకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆరోపించారు. జూన్ రెండున జరిగే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ అధికారిక లోగోను మార్చడమే కాకుండా తెలంగాణ కోసం ప్రాణాలర్పించి అసువులు బాసిన కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా, ఒక పక్క ఇల్లు , అమరులైన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.తెలంగాణ ఉద్యమంలో వీర పోరాటం చేసి పోలీస్ కేసులు అయి నేటికీ కోర్టులో చుట్టూ తిరుగుతున్న ఉద్యమకారులందరికీ కూడా ప్రభుత్వం ఆదుకుంటూ నెలకు 20వేల పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## జూనియర్ కాలేజీలకు ముగిసిన వేసవి సెలవులు

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 మే ఆరంభానికి సిద్ధంగా ఉన్న జూనియర్ కాలేజీ.తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలన్నీ జూన్ 1 నుండి ప్రారంభం కానున్నాయి.నేటి(మే 31) తో 2023-24 విద్యాసంవత్సరపు వేసవి సెలవులు ముగుస్తున్నాయి.జూన్ 1 నుండి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, జూనియర్ కాలేజీల్లో మొదటి విడత అడ్మిషన్లను ఈనెల 15 నుండి ప్రారంభించిన విషయం విధితమే.జూన్ 30 వరకు మొదటి విడత షెడ్యూల్ ను జారీ చేసిన విషయం తెలిసిందే.ఇప్పటికే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ అడ్మిషన్లు పూర్తి కాగా.. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ నిదానంగా సాగుతోంది.వేసవి సెలవులు ముగియడంతో జమ్మికుంట జూనియర్ కాలేజీ జూన్ 1 నుండి ప్రారంభం కానుంది.ఈ మేరకు పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు కాలేజీల్లో ప్రవేశం పొందేందుకు సంసిద్ధులు కానున్నారు.అందుకు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కాలేజీల్లో చేర్పించేందుకు ఉత్సాహం కనబరుస్తున్నారు.



## బాధ్యతతో విధులు నిర్వహిస్తే ప్రజల మన్ననలు పొందుతారు

## అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

కామేపల్లి, జనసముద్రంమే 31 : బాధ్యతతో విధులు నిర్వహిస్తే ప్రతి ఉద్యోగి ప్రజల మన్ననలు పొందుతారని ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రెవెన్యూ శాఖలో డిప్యూటీ తాహసిల్దారుగా పనిచేసిన నరుగుల బలరాం శంకర్ పదవి విరమణ శుక్రవారం రైతు వేదిక నందు తాహసిల్దార్ సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బలరాం శంకర్ 38 సంవత్సరాలు రెవెన్యూ శాఖలో పనిచేసి ఎలాంటి రీమార్క్ లేకుండా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేస్తే ప్రజలు గుర్తింపు పొందుతారని అన్నారు. బలరాంశంకర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి రెవిన్యూ ఉద్యోగి విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సక్రు, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది జ్యోతి, సారయ్య,ఆనంద్,రాజు, సర్వేయర్ బాస్ మియా,ఏఎస్ వో బొంగాని సైదులు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కిరణ్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా(మే 31)జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.శనివారం రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి కేక్ కట్ చేసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

## ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మే 31: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి కానుండడంతో బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నామని, ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ బీఆర్ఎస్ కార్యకర్తలతో పాటు నాయకులకు పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శు క్రవారం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. శనివారం హైదరాబాదులోని గన్ పార్క్ వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ మొదలై అమరవీరుల స్థూపం వద్ద అమరవీలకు పెద్ద ఎత్తున నివాళులు అర్పించినట్లు ఆయన తెలిపారు. అలాగే ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్ని కార్యక్రమాలను ఉద్దేశించి తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ ప్రసంగించనున్నారని ఆయన అన్నారు. దీంతోపాటు మూడో తేదీన అన్ని జిల్లాల్లో సామాజిక కార్యక్రమాలతో పాటు జెండావిష్కరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. దశాబ్ది ఉత్సవాలను నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున జరుపుకోవాలని కోరారు.



## పిడి రాజిరెడ్డి సేవలను ఆదర్శవంతంగా తీసుకోవాలి

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మే 31: హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఫిజికల్ డైరెక్టర్ గా పదవీ విరమణ పొందిన కొన్ని రాజిరెడ్డికి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థులకు చేసిన సేవలతో పాటు, మైదానంలో వ్యాయామం పట్ల, యోగ పట్ల ఫిట్నెస్ పట్ల ఆయన తీసుకున్న శ్రద్ధ పై పలువురు వ్యాఖ్యానించారు. అంకితభావంతో చేసే రాజిరెడ్డి లాంటి వ్యక్తులు చేసిన సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ లు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్ , అపరాధ ముత్యంరాజు, పెల్ల వెంకట్ రెడ్డి , తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ , కే నరసింహారెడ్డి, పోడిశెట్టి వెంకటరాజు%శీ%, రిటైర్డ్ టీచర్ వేల్పుల రత్నం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి గోవర్ధన్, కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎండి మతిన్, ఎం యాదగిరి, ఏం రాజేందర్, శ్రీధర్, సోమయ్య, రవీందర్, రమేష్, జె కే ప్రభాకర్, నరసింహారెడ్డి, మాధవరావు, కోలిపాక సారయ్య, పీ శ్రీనివాస్, దశరథం, సదానందం, పంజాల శ్రీధర్ గౌడ్, టి శ్రీనివాస్, రాజు, రాజేష్, పి శ్రీనివాస్, దుర్రై రాజు, పి రమేష్ తదితరులున్నారు.

## వానాకాలంలో రైతులకు సరిపడా సబ్సిడీ విత్తనాలు

## అందుబాటులో ప్రభుత్వం ఏర్పాటు, చేసింది సొల్లు బాబు



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మే 31వాన కాలంలో రైతులకు సరిపడా వివిధ రకాల సబ్సిడీ విత్తనాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతులకు అన్ని రకాల నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు అందించుటకు సిద్ధంగా ఉంచిందని, రాష్ట్రంలో రైతులకు ఎక్కడ కూడా ఇబ్బంది కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా వ్యవరిస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు గానీ, బిజెపి పార్టీ నాయకులు గానీ అనవసరంగా రైతులను తప్పుదారి పట్టించే విధంగా సూచనలు చేస్తూ రైతులను భయభ్రాంతులకు గురిచేయడము ప్రతిపక్ష పార్టీలకు సరికాదు అన్నారు. అన్ని రకాల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండేటట్లు రాష్ట్ర ప్రభుత్వము విత్తనాలను సరాపరా చేస్తున్నదని పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడము బి, బిజెపి పార్టీ నాయకులకు తగదు అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో ఈ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సారథ్యంలో కరీంనగర్ జిల్లా రైతులకు ఆమోదయోగ్యముగా వడ్లు, మక్కలు, పెసర్లు, బబ్బర్లు, కందులు, పత్తి విత్తనాలు అన్ని రకముల చిరు ధాన్యాలను ప్రోసెసింగ్ తో ఈ రైతులకు అందజేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వము కృత నిశ్చయంతో పనిచేస్తుందని సొల్లు బాబు తెలిపారు.




## పదవీ విరమణ పొందిన

## సుద్దాల బాలకృష్ణ ఆఫీస్ సబార్డినేట్ కు

### మండల తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు

జనసముద్రం : మే 31 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) రెవెన్యూ శాఖలో 31 ఏళ్ల పాటు విశిష్ట సేవలు అందించి సర్వీస్ పూర్తి చేసుకుని పదవి విరమణ పొందిన ఎస్ బాలకృష్ణ ఆఫీస్ సబార్డినేట్ తాసిల్దార్ కార్యాలయం పెద్దపల్లి లో శుక్రవారం రోజు పదవి విరమణ కార్యక్రమాన్ని తాసిల్దార్ పి.రాజ్ కుమార్ , రెవెన్యూ సిబ్బంది పదవీ విరమణ పొందిన ఎస్ బాలకృష్ణ వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి మండలం తాసిల్దార్ పదవి విరమణ పొందిన ఎస్ బాలకృష్ణని వారి సేవలను అభినందించి పెన్షన్ పత్రాన్ని అందజేసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నయాబ్ తాసిల్దార్ తిరుపతి ఎస్ బాలకృష్ణ ఆఫీస్ సబార్డినేట్ సేవలను కొనియాడారు.ఎస్ బాలకృష్ణ కుటుంబ సభ్యులు కూడా వారు కుటుంబంలో ఎలా ఉంటారు వారి స్వభావం , మంచితనం గురించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన బాలకృష్ణ కుటుంబ సభ్యులు , రెవెన్యూ సిబ్బంది , రేషన్ డీలర్లు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# గ్రామాలలో గుట్టుగా కొనసాగుతున్న గుట్కా



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 మే పొగాకు వాడకం, సిగరెట్లు, బీడీలు నిషేధం అమలులో ఉండాలి. ఏసీపి పై ఆశలు పెట్టుకున్న ప్రజలు.హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండల కేంద్రంలలో మరియు ఆయా మండలాలలోని పలు గ్రామాలల్లో విచ్చలవిడిగా దుకాణం షాపులలో గుట్టు చప్పుడు కాకుండా గుట్కా, పొగాకు వాడకం, సిగరెట్లు, బీడీలు వ్యాపారం కొనసాగుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఇటీవలే గుట్కా నిషేధం పై ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే.యువత మత్తుకు బానిస అవుతుంది.ఆరోగ్యాన్ని, భవిష్యత్తుని కాపాడుకోలేక పోతున్నారు. పాన్, గుట్కా, పొగాకు వాడకం, సిగరెట్లు, బీడీలు తదితర మత్తు పదార్థాలు నిషేధించాలనే ఉత్తర్వులు క్షేత్రస్థాయి లో అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. రోడ్లమీద, వీధులలో విచ్చలవిడిగా సిగరెట్లు, బీడీలు తాగడం గమనార్హం. హుజురాబాద్ నూతన ఎసిపి శ్రీనివాస్ జీ ఆయా మండలాల వారీగా కిరాణం షాపులలో తనిఖీలు, పర్యవేక్షణలు నిర్వహించాలి. గుట్కా అమ్మే షాపులపై ప్రత్యేక నజర్ (చొరవ) తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.ఆయా కిరాణం షాపులలో రాత్రి వేళల్లో గుట్కా వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతూనే ఉంటుంది.పట్టించుకొనే నాధులు, అధికారులు లేరని ప్రజలు వాపోతున్నారు.గ్రామాలలో



పోలీస్ విజిల్ వినబడక పోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది.పోలీస్ శాఖ తో పాటుగా, అబ్కారీ శాఖ, విజిలెన్స్ అధికారులు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది గ్రామాలలో సంచరిస్తే పూర్తి స్థాయిలో గుట్కా, పొగాకు వాడకం సిగరెట్లు, బీడీలు నిషేధం అమలులో ఉంటుందని యువత, తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు, ప్రజా సంఘాలు, మేధావి వర్గాలు, నాయకులు కోరుతున్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:31కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో గారికి ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని మెమోరండం ఇవ్వడం జరిగింది .ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలకు రోజుకి 600రూపాయలు వేతనంచెల్లించాలి అని మరియు ఉపాధి హామీ పథకంలో కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లను ఇతర ఉపాధి సిబ్బందిని పర్మనెంట్ చేయాలని అన్నారు.రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అయిన టెంటు మెడికల్ కిట్టు ,మంచినీళ్లు ఏర్పాటు చేయాలని, పని ప్రదేశంలో వడదెబ్బకు గానిఇతర కారణాలతో కానీ చనిపోతే 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు .మరియు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ పథకాన్ని కి ప్రతి సంవత్సరం బడ్జెట్లో నిధులను తగ్గించుకుంటూ వచ్చి పేదల కుటుంబ పోషణ కోసం ఉపయోగకరంగా ఉన్నటువంటి ఈ ఉపాధి హామీ పథకాన్నిరద్దు చేయాలని కుట్ర చేస్తా ఉంది .అందుకే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే కూలి



భూమి పోరాటాలో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వాస్కుల యాదయ్య, బాల నారాయణ, మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు





## నకిలీ విత్తనం... రైతన్నకు శాపం

## మండలంలోని విత్తన దుకాణాలను తనకి

### మండల ప్రత్యేక అధికారి డివై సీఈవో శిరీష.

జనసముద్రం న్యూస్ మునగాలమునగాల మండలంలోని విత్తన దుకాణం లను తనిఖీ నిర్వహించడం జరిగినది. ఈ తనిఖీలు మండల ప్రత్యేక అధికారి డివై సీఈవో శిరీష. వ్యవసాయ అధికారి తహసిల్దార్ తనిఖీ చేయడం జరిగినది విత్తన డీలర్లకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని.రైతులకు కొనుగోలు రసీదులు ఇవ్వాలని.విలేకరుల సమావేశంలో కోరినారు అనంతరం స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్స్ రైతు కొనుగోలు రిజిస్టర్ పరిశీలించినారు విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు ఓరి. పత్తి విత్తనాల కృత్రిమ కొరత రాకుండా చూడాలి కోరినారు

## వెంకిర్యాల పాప మిస్సింగ్ కేసును చేదించిన పోలీసులు



యాదాద్రి భువనగిరి జిల్లా మే.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన మహమ్మద్ అజీజ్ కూతురు మహమ్మద్ ముస్తాన్ బుధవారం రాత్రి నుంచి కనబడడం లేదని పాప అమ్మమ్మ బీబీనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.అయితే కనిపించకుండా పోయిన పాప మిస్సింగ్ కేసుని బీబీనగర్ పోలీసులు చేదించారు.పాపను డిసిపి సమక్షంలో కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.



## దంచి కొడుతున్న ఎండలు... తల్లడిల్లుతున్న జనాలు

జన సముద్రం న్యూస్ మునగాలమునగాల మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉదయం 10 గంటలకే రెండు రోజులుగా ఎండ తీవ్రత దంచి కొట్టడంతో జనాలు అల్లాడిపోతున్నారు ఎండ వేడితో ఎక్కడ ఉన్న ఇంట్లో గాని .చెట్ల కింద గాని. వేడి ఘనముతో కూలర్లు పెడుతున్న జనాలు అల్లాడిపోతున్నారు. ఎండ వేడి ప్రజలకు తలనాడే విధంగా చేస్తుంది మునగాల మండలంలో ఎండ తీవ్రత 45 డిగ్రీల కొనసాగటం వేడి తీవ్రత పెరగడం జనాలంతా గర్మీతో తల్లడిల్లుతున్నారు ఎండ తీవ్రతతో జనాలు జ్వరం బారిన పడుతున్నారు. ఎన్ని నీళ్లు తాగిన ద్రాహం తీరక జనాలు ప్రజలంతా అల్లాడిపోతున్నారు



## అంతక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీఇన్చార్జ్ ప్రణవ్ బాబు

జన సముద్రం న్యూస్ మే 31: శుక్రవారం రోజు లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన దాసారపు శ్యామ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాలు తెలుసుకున్న హుజురాబాద్ ఇన్చార్జి వొడితేల ప్రణవ్ బాబు గారు 5000 ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో పంపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరపు ప్రభుదాస్ మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్ మద్దుల ప్రశాంత్ దాసరపు రాకేష్ మర్రి రాజు దోమకొండ రవీందర్ కూర రాజిరెడ్డి మేకల కోమాల్ రెడ్డి చంద్రయ్య దాసరపు ఇసాక్ కార్తీక్ ప్రకాష్ అజయ్ వంశీ బాలు విజయ్ తదితరులు పాల్గొన్నారు..



## డా, జీ హెచ్ యం సీ కొండలరావు గారికి పదవీ విరమణ

## కార్యక్రమం లో పాల్గొన్న మధిర కౌన్సిలర్ కోనా ధని

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మే 31, నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి డాక్టర్ కొండలరావు గారి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ కొండలరావు గారిని ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ కోనా ధని కుమార్, సీనియర్ పాత్రికేయులు సాక్షి మధిర ఆర్సి ఇన్చార్జి అట్లూరి సాంబి రెడ్డి మధిర ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ బాలస్వామి



## టీజేయు తుర్కపల్లి మండల అధ్యక్షునిగా షేక్ బురాన్

యాదాద్రి భువనగిరి జిల్లా(మే.31)జనసముద్రం న్యూస్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తుర్కపల్లి(యం)మండల అధ్యక్షునిగా షేక్ బురాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శుక్రవారం జెఎం ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా పాల్గొని వారికి నియామక పత్రాన్ని అందజేశారు.



## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పగిళ్ల బక్కయ్య మరణం పార్టీకి తీరని లోటు

నివాళులు అర్పించిన ఎమ్ పి పి పార్వతి చందు నాయక్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:31చందంపేట మండలం, పోలేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు పగిల్ల నర్సింహ తండ్రి పగిల్ల బక్కయ నిన్న రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకునీ వారి పార్థివదేహానికి నివాళులు అర్పించిన చందంపేట ఎంపీపీ నూన్సావత్ పార్వతి చందు నాయక్ .వారి వెంట చందంపేట జడ్పిటిసి బుజ్జి-లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బద్యా నాయక్, పోలేపల్లి ఎంపీటీసీ మంజుల-మోతిలాల్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయిరాథోడ్, పోలేపల్లి మాజీ సర్పంచ్ గుండాల వెంకటయ్య, మానావత్ తండా మాజీ సర్పంచ్ లోక్య నాయక్, తెల్దేవర్పపల్లి మాజీ ఎమ్ పి టి సి మహా లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య నాయక్, ధర్మానాయక్, శ్రీను, నాగరాజు నాయక్, శక్రు నాయక్, జూల్య, బాలు, వినోద్ నాయక్ తదితరులున్నారు.



## పదవీవిరమణ అనంతరం సమాజసేవలో పాలుగొంటాను చండూర్ మండల ట్రెజరీ అధికారి అల్లె పాండు

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:31చండూరు మండలం ట్రెజరీ అధికారి అల్లె పాండు పదవీవిరమణ వీడికోలు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాండు ని దేవరకొండ పెన్షనర్ సంఘం అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ,కార్యదర్శి అంకం చంద్రమౌళి వారిని శాలువతో సత్కరించిన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాండు గారు ఇకముందు పెన్షనర్స్ సమస్యల పరిస్కారం చేయుటకు పనిచేయాలని మరియు సమాజాసేవ కార్యక్రమంలో పాలుగోనాలని కోరినారు. పోపా అధ్యక్షులు, కోశాధికారి పగిడిమర్రి సత్యమూర్తి, కర్నాటి పండరినాద్, రవిరాల వీరయ్య, పెన్షనర్ సభ్యులు అప్పం వీరయ్య, ట్రెజరీ మిత్రులు శ్రీను, పవన్, పోపా సభ్యులు పాలుగోన్నారు.

# మాటలకే పరిమితమైన డిండి మండల ప్రజల 108 అంబులెన్స్ కల

### అత్యవసర రోగులకు ఆలస్యమైతే మరణమే

### ఇప్పుడైనా ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ కల నెరవేరేనా?

### శాసనసభ్యులు బాలు నాయక్ దృష్టి సారించి ఆస్పత్రిలో మౌలిక వసతులు,108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి.

### బిజెపి డిండి టౌన్ ప్రెసిడెంట్ గాయాల రాఘవేందర్



జనసముద్రం న్యూస్ మే 31: డిండి:-నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రమైనప్పటికీ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం 765 జాతీయ రహదారికి సమీప దూరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి108 అంబులెన్స్ సౌకర్యం లేదు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస వైద్య సదుపాయాలు లేక రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు,ఏ ఆరోగ్య సమస్య వచ్చినా నాగర్ కర్నూలు జిల్లా పరిధిలోని కల్వకుర్తి, అచ్చంపేటకు తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉందని బిజెపి డిండి టౌన్ ప్రెసిడెంట్ గాయాల రాఘవేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ సదుపాయం లేక పోవడంతో అత్యవసర రోగులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, అత్యవసర పరిస్థితులలో ఫోన్ చేసిన ఇతర ప్రాంతాల నుండి 108 అంబులెన్స్ సమయానికి చేరుకోక,ప్రైవేట్ వాహనాలు సమయానికి లేక ఎంతోమంది అత్యవసర రోగులకు ఆలస్యం అయితే మరణమే శాపంగా మారిందని అన్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి డిండి మండల ప్రజల అంబులెన్స్ కల మాటలకే పరిమితమైందని, ఇప్పుడైనా అంబులెన్స్ సదుపాయం కల నెరవేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ దృష్టి సారించి డిండి ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, 24 గంటల అంబులెన్స్ వైద్య సేవలు గ్రామ ప్రజలకు,పరిసర ప్రజలకు అందేలా చూడాలని గాయాల రాఘవేందర్ విజ్ఞప్తి చేశారు.



## అక్రమ మట్టితోలకాలను అడ్డుకున్న రెవిన్యూ శాఖ అధికారులు

జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.31.మండల పరిధిలో జరుగుతున్న అక్రమమట్టి రవాణా ను అడ్డుకున్న రెవెన్యూ శాఖ అధికారులు.. వివరాలు మేరకు పామర్రు మండల పరిధిలోని జిజ్జవరం పరిధిలో అర్ధరాత్రి సమయంలో యదేచ్చకంగా అక్రమంగా జరుగుతున్న మట్టి రవాణాకు సంబంధించిన మూడు ట్రాక్టర్లను తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న దృష్ట్యా ఈ అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపినట్లు విశ్వాసనీయ సమాచారం. అదుపులోకి తీసుకున్న ట్రాక్టర్ ఒక్క దా నికి కిశుక్రవారం 5000 అపరాధ రుసుము విధించినట్లు తెలిసింది.

# సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని

## తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా.








జనసముద్రం న్యూస్ మే 31 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కల్తీ విత్తనాలు ఎరువులు అమ్మే కంపెనీలపై చర్య తీసుకోవాలని, రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, పండించిన అన్ని రకాల ధాన్యాలకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు స్థానిక మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ మాట్లాడుతూ....లాభాలే లక్ష్యంగా పనిచేసే ప్రైవేటు విత్తన కంపెనీలు రైతాంగానికి కల్తీ ఇవి నాణ్యతలేని విత్తనాలు అధిక ధరలకు అంటగడుతున్నారని అన్నారు .ప్యాకెట్ ధర 864 ఉండగా 1500 నుంచి 2000 వరకు అమ్ముతున్నారని ఇట్లా అమ్మే వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు గైకొనలేదని అన్నారు. లక్షల ఖర్చు పెట్టి మిర్చి పత్తి వరి పంటలు పండిస్తున్న ఖర్చులకు కూడా రావడం లేదని మూలిగే నక్కపై తాటి పండు చందంగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటుండగా పాలకవర్గాలు చోద్యం చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 15 నాటికి అమలు చేస్తామని చెప్పడం సరికాదని అన్నారు. ఈసారి వర్షాలు పడ్డాయని ఋతుపవనాలు ముందుగానే వచ్చే విధంగా ఉన్నాయని రెండు లక్షల రుణమాఫీ చేయడం జూన్లో చేయడంవలన రైతుల సమస్యలు పరిష్కారం కావడానికి వీలవుతుందని అన్నారు మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన సరిగా లేదని అన్నారు. బ్యాంకు రుణాలు ఈ సీజన్లో వెంటనే ఇవ్వాలని ఇస్తే ముందస్తుగా ఎరువులు విత్తనాలు కొనుగోలు చేస్తారని అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పే పాలకులు రైతులను నిండా ముంచుతున్నారని ఏ పాలకులైన ఒకే చెట్టు కొమ్మలని ఒకే నీటి కొంగలని అన్నారు. బహుళ జాతి కంపెనీలు, కార్పొరేట్ కంపెనీల అడుగులకు మడుగులొత్తుతున్నారని ఆయన విమర్శించారు. కార్పొరేట్ కంపెనీల మీద ఉన్న శ్రద్ధ రైతాంగం మీద లేకపోవడం సోచనీయమని, రైతాంగానికి అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను 75% సబ్సిడీపై ప్రభుత్వమే సరఫరా చేయాలని,క్రిమిసంహారక మందుల్లో కల్తీని అరికట్టాలని,సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించి అమలు చేయాలని వ్యవసాయ పరికరాలను 75% సబ్సిడీపై రైతులకు అందించాలని వారన్నారు. పంటల ప్రణాళికను తయారు చేసి అన్ని పంటలకు ముందుగానే మద్దతు ధరలను, బోనసును ప్రకటించాలని కనీసం మద్దతు ధర, రుణ విముక్తి చట్టాలను పార్లమెంటు ఆమోదించాలని, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగిరి బిక్షం, బానోత్ నరసింహ, ఉపాధ్యక్షుడు పూనం లింగన్న, సహాయ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు పార్టీ సబ్ డివిజన్ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు,ఏఐకేఎంఎస్ మండల నాయకులు పాయం సమ్మయ్య,గంగారం బిక్షం, గుండెబోయిన లింగమల్లు, బీరెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, కూనూరి యుగేందర్, తుడుం వీరభద్రం, దొడ్డి తిరుమలేష్, కాడబోయిన లింగయ్య, జెర్రిపోతుల బుచ్చయ్య, కొదుమూరి నాగేశ్వరరావు, శోభన్, ధరావత్ మంగీలాల్, హన్మ, నిడికొండ మహేష్, కన్నబోయిన స్వామి, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఓట్ల లెక్కింపుకు పకడ్బందీగా ఏర్పాట్లు

### భద్రతాపరంగా అన్ని చర్యలు

### స్ట్రాంగ్ రూమ్ లను, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 31ఏలూరు, మే,31:సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపును పటిష్టమైన భద్రతా చర్యల మధ్య పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. శుక్రవారం స్థానిక సర్. సి.ఆర్. ఆర్. కళాశాలలో భద్రపరచిన ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్ లను, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. వీరి వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, అడిషనల్ ఎస్పీ స్వరూపరాణి, ఐటిడిఏ పివో యం. సూర్యతేజ, డిఆర్ఓ డి. పుష్పమణి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ ల భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత రిజిస్టర్ లో సంతకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఓట్ల లెక్కింపుకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి 14 చొప్పున పార్లమెంటుకు, అసెంబ్లీకి కలిపి 28 టేబుల్స్ ను ఏర్పాటు చేయడమైనదన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు ఆయా నియోజకవర్గాలకు అనుగుణంగా రెండు నుంచి మూడు టేబుల్స్ ను ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి రెండు విధాలైన పోస్టల్ బ్యాలెట్ లు లెక్కింపు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంభంధించి ప్రత్యేక హాలులో పోస్టల్ బ్యాలెట్ ను లెక్కింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో సుమారు 17 వేల పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపు చేయవలసివుంటుందన్నారు. దీనిని రెండు, మూడు రౌండ్లలో పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఆయా నియోజకవర్గాలను ఓట్ల లెక్కింపుకు సంబంధించి 16 నుంచి 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తిచేసే దిశగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈవిఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య ఈవియం లోని ఓట్ల పూర్తి ఫలితాలు అందించేందుకు, సుమారు సా.5.00 గంటల లోపు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల పూర్తి ఫలితాలు అందించాలనే దిశగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఇప్పటికే మూడంచెల భద్రతా ఏర్పాట్లుతో నిరంతర నిఘా కొనసాగుతున్నదన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి పారదర్శకంగా ఆయా పార్టీల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో జరుగుతుందని ఈ విషయంలో ఎటువంటి సందేహాలకు, అనుమానాలకు తావులేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్ల పరిశీలనలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. వీరి వెంట రిటర్నింగ్ అధికారులు ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీ శంకరి, కె. భాస్కర్, కె. అద్దయ్య, యం. ముక్కంటి, తదితరులు ఉన్నారు.



## డీపీఓ ఆకస్మిక తనిఖీ మొబైల్ కూల్ డ్రింక్ వ్యానుకు తాళాలు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 31ఏలూరు : గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని పలు ఫిర్యాదులు రావడంతో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పలు చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దానిలో భాగంగా సాధారణ ఎన్నికల కౌంటింగ్ జరుగు ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి డస్ట్ బిన్నులు లేని వ్యాపారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒకవైపు పంచాయతీ పారిశుధ్య కార్మికులు గ్రామాలను శుభ్రం చేస్తుంటే భాద్యత లేకుండా పరిసరాలను పాడుచేస్తారా అని వ్యాపారులకు క్లాస్ పీకారు. అదే సమయంలో సి.ఆర్. రెడ్డి మహిళా డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్నా మొబైల్ వ్యాన్ కూల్ డ్రింక్స్ వ్యాపారిని నిలదీశారు. పానీయలు త్రాగిన గ్లాస్సులను రోడ్డు ప్రక్కన గుట్టలు గుట్టలుగా ఉండడాన్ని గమనించి సీరియస్ అయ్యారు. లాభాపెక్షతో వ్యాపారాలు చేస్తున్నా చెత్త కనీసం డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోకపోతే ఎలా అని అగ్రహించారు. ప్రజా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ వ్యాపారాలు చేస్తే ఊరుకునేది లేదని చట్టప్రకారం చర్యతీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సందర్భంగా నిర్లక్ష్యం వహించిన మొబైల్ కూల్ డ్రింక్ వ్యానుకు తాళాలు వేయించి పరిసర ప్రాంతాలని శుభ్రపర్చాలని ఆదేశించారు. సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ దగ్గిర పడడంతో సి.ఆర్ రెడ్డి కాలేజీ పరిసర ప్రాంతాలలో పారిశుధ్యంపై డీపీఓ జరిపిన తనిఖీలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## మాచర్ల ప్రజలు, టీడీపీ, జనసేన , బీజేపీ కార్యకర్తలు, అందరు ఓట్ల లెక్కింపు ముందు, తరువాత సంయమనంతో వ్యవహారించాలి : జూలకంటి బ్రహ్మారెడ్డి



జనసముద్రంన్యూస్,మే31, పల్నాడు జిల్లా, మాచర్ల , వెల్దుర్తి. వైసీపీ పార్టీ ఓటమి భయంతో కౌంటింగ్ రోజున కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉంది అనడానికి ఇటీవల సజ్జల రామకృష్ణరెడ్డి చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. ప్రజలు, కార్యకర్తలు అందరూ ఫలితాలు వెలువడే రోజున, వెలువడిన తరువాత సంయమనంతో బాధ్యతగా వ్యవహరించాలని, వ్యవస్థలన్నిటికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని బ్రహ్మారెడ్డి అన్నారు.

## జైలు సరిపోవడం లేదు: పల్నాడు ఎస్పీ



జనసముద్రంన్యూస్, మే31, పల్నాడు జిల్లా.పల్నాడు జిల్లాలో జరిగిన హింసకు సంబంధించి దాదాపు 1200మందిని అరెస్టు చేశామని ఎస్పీ మలికా గార్గ్ తెలిపారు. వినుకొండలో ఆమె మాట్లాడారు. "పల్నాడు జిల్లా పేరు దేశ వ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చింది. చెడు ఘటనలతో ప్రచారంలోకి రావడం బాధిస్తోంది. జిల్లాలో ఇంత ఫ్యాక్షనిజం ఉందా?అని అని నా స్నేహితులు అడుగుతున్నారు. నరసరావుపేట జైలులో ఖాళీలేక రాజమహేంద్రవరం జైలుకు పంపుతున్నాం" అని ఎస్పీ అన్నారు.




## తలకు తలపాగా టోపీ పెట్టుకోవడం వల్ల వడదెబ్బ నుండి రక్షించవచ్చు.

## అసిస్టెంట్ మలేరియా అధికారి జయ గోవిందరావు వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 31వేసవి కాలమా! తస్మాత్ జాగ్రత్త ! గా ఉండాలని అజాగ్రత్తగా ఉంటే అధిక వేడి వలన ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని తీవ్రమైన వడదెబ్బ ప్రాణాపాయమని. ఏలూరు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ %ఔ×చీఖూజు% ప్రజలకు సూచించారు స్థానిక ఏలూరు లంబాడిపేట లో స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ అధిక వేడి వలన మన శరీరంలో ఉండే నీరు చెమట రూపంలో బయటికి పోవడం వల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, తీవ్రమైన వడదెబ్బ వలన ప్రణాపాయమని ఎండలో పనిచెయ్యరాదని సూచించారు ఎక్కువగా ద్రవపదార్థాలైన కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ద్రావణము, మంచినీరుతీసుకోవడం, లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం, తలకు తలపాగా టోపీ గొడుగు వాడడం వల్ల వడదెబ్బ నుండి రక్షించుకావచ్చని సూచించారు అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు మాటలా డుతూ రాబోయే వర్షకాలములో సాధారణ జ్వరాలు కూడా వచ్చే అవకాశం ఉందని మనకి ఎక్కువగా హాని చేసే మలేరియా డెంగ్యూ దోమలు మంచి నీటి నిల్వ ప్రాంతాలులో పెరుగుతాయి కాబట్టి మంచినీళ్లు తొట్టెలు, డ్రమ్ములు, రుబ్బురోలు,ఓవరహెడ్ ట్యాంకులు, పల్లపు నీటి ప్రాంతాలు వారానికి ఒకసారి ఫ్రైడే డ్రైడే ఆచరించాలని సూచించారు అనంతరం ఇంటింటి వెళ్లి ప్రజలకు అవగాహనా కల్పించారు ఈ కార్యక్రంలో హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు సరళ, సృజన, పోచమ్మ,ఆశా కార్యకర్తలు విజయ. బేబీసారోజేని .విజయ.రేణుక .సుభాషిణి రమాదేవి ,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.





## హరితహారం ఇక ఇందిర వన ప్రభ గా మార్పు



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 మే తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడడంతో పలు మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హరితహారం పేరు తో చెట్లను నాటడం, మొక్కల పెంపకం తదితర కార్యక్రమాలను నిర్వహించిన విషయం విధితమే.రాష్ట్రంలో నూతన ప్రభుత్వం నెల కొనడంతో హరితహారం పేరు ఇకపై ఇందిర వన ప్రభగా మార్చుతున్నట్లు సమాచారం.వర్షాకాలం ప్రారంభం నుండే ఈ ఇందిర వనప్రభ కార్యక్రమం ఆచరణలో కానుంది.తాజా నిర్ణయంతో మొక్కలు నాటి సంరక్షించడం, నర్సరీలను ఏర్పాటు చేయడం, అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను చేపట్టనున్నారు .రహదారులకు ఇరువైపులా మొక్కలను పెంచనున్నారు.కోతులు, ఇతర పక్షుల కోసం వుడ్ కోర్సులను ఏర్పాటు చేయనున్నారు.ఇంటి ఆవరణలో పండ్లను ఇచ్చే మొక్కలు నాటడం, వాటిని పెంచడంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.విద్యార్థులకు పచ్చదనం ప్రాధాన్యత అంశాలపై పూర్తిస్థాయిలో వివరించనున్నారు.ప్లాంటేషన్ నమూనాలు, బోర్డులు మారనున్నాయి.సాగునీటి శాఖ పరిధిలో ఉన్న మిగులు భూములలో వనాల పెంపకానికి ఏర్పాట్లు చేస్తున్నారు.జవాబుదారితనంతో పనులు నిర్వహించాలని, పక్కాలెక్కగా ఇందిర వన ప్రభ అమలు చేయాలని ప్రభుత్వ అధికారులు ఈ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

## మే31 - ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం.. డిపిఓ వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 31ప్రతి సంవత్సరం మే 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం(వరల్డ్ నో టొబాకో డే) జరుపుకుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) ప్రకారం, ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ప్రజల గుండె సంబంధిత అనారోగ్యాలకు పొగాకు ఏరకమైన ప్రభావం చూపుతుందో అందరు తెలుసుకోవాలి.ఈ వ్యాసంలో పొగాకు వాడకాన్ని నివారించడానికి ఉపయోగపడే 8 ఉత్తమ ఆహార పదార్థాల గురించి తెలుసుకుంటారు.పొగాకు వ్యసనం ప్రతి ఏటా లక్షలాది మంది ప్రాణాలను కోల్పోయేలా చేస్తుంది. %ఔనూ% ప్రకారం, పొగాకు కారణంగా ప్రతి సంవత్సరం 7 లక్షల మందికి పైగా చనిపోతున్నారు. దీని వల్ల నోటి కాన్సర్ , గొంతు కాన్సర్ కిడ్నీ కాన్సర్ ,జీర్ణాశయం కాన్సర్ ,ఎముక మజ్జ కాన్సర్ ,అన్నవాహిక కాన్సర్, బ్లడ్ కాన్సర్(లుకేమియా), ఊపిరితిత్తుల కాన్సర్, గొంతు వెనక ఉండే హైపో ఫెరెంజియల్ కాన్సర్, నేసో ఫెరెంజియల్ కాన్సర్, స్వరపేటిక కాన్సర్ వంటి అనేక రకాల కాన్సర్లు వస్తాయని పూర్తి అధ్యయనాల ద్వారా తేలింది. అయినా ఈ పొగాకును వీడలేని దుస్థితిలో ఉన్నారు అనేకులు..భారతదేశంలో, ఊపిరితిత్తుల క్యాన్సర్ 6.9 శాతం ఉండగా, అన్ని క్యాన్సర్-సంబంధిత మరణాలలో 9.3 శాతంగా ఉంది. ఈ లెక్కలు స్త్రీ-పురుషులిద్దరికీ వర్తిస్తాయి. పొగాకు వాడకం కరోనరీ హార్ట్ డిసీజ్, స్ట్రోక్, మరియు పెరిఫెరల్ వస్క్యులర్ డిసీజ్ ప్రమాదాన్ని పెంచుతుంది.ధూమపానం నుండి మిమ్మల్ని మీరు నివారించడానికి, నికోటిన్ కోరికలను తగ్గించడానికి మీ ఆహారం ప్రణాళికలో భాగంగా తీసుకోదగిన కొన్ని ప్రత్యేకమైన ఆహారాలు ఉన్నాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాం.పొగాకు వినియోగం నివారించడానికి గల ఉత్తమమైన ఆహార పదార్థాలు..1. పాలుడ్యూక్ యూనివర్సిటీ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, ధూమపానం చేసే ముందు ఒక గ్లాసు పాలు తాగడం మూలంగా సిగరెట్ రుచి భయంకరంగా ఉంటు%శీ%దని కనుగొంది. మీరు నమ్మకపోతే, సిగరెట్ ఆలోచన మనసుకు రాగానే, ముందుగా ఒక గ్లాసు పాలు త్రాగి చూడండి మరియు ఇది ఎలా పనిచేస్తుందో మీకే తెలుస్తుంది.2. లికోరైస్కోరైస్ అనేది ఒక ఔషధ గుణాలు కలిగిన సుగంధ ద్రవ్యం, ఇది సహజంగా ధూమపానం విడిచిపెట్టడానికి సహాయపడే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఎలా పని చేస్తుందో తెలుసా? లికోరైస్ లో ఉండే తీపి రుచి ధూమపానం కోరికను దూరం చేయడంలో సహాయపడుతుంది. మీ నికోటిన్ కోరికలను సంతృప్తి పరచుటకు ఒక చిన్న లికోరైస్ వేరు ముక్కను దగ్గర ఉంచుకోండి.3. గిన్సెంగ్గిన్సెంగ్ కూడా నికోటిన్ కోరికల ఫ్రీక్వెన్సీని తగ్గించటానికి సహాయపడుతుంది, ఎందుకంటే అది అడ్రినల్ గ్రంధుల నిర్వహణలో ఒక టానిక్ వలె పరిగణించబడుతుంది మరియు రక్తప్రవాహంలో ఎక్కువ కర్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి చేసే లక్షణాలు దీని సొంతం. ఒక గ్లాసు పాలు లేదా తృణధాన్యాలతో, గిన్సెంగ్ పొడి ఒక టీస్పూన్ తీసుకోవడం ద్వారా ధూమపానం కోరిక క్రమంగా తగ్గుతుంది.4.ఎండబెట్టిన అల్లం నిమ్మకాయతోఆయుర్వేదంలో వినియోగించే అత్యంత ముఖ్యమైన మూలికలలో అల్లం కూడా ఒకటి, ఎందుకో తెలుసా? ఇది చెడు బాక్టీరియా వ్యతిరేక లక్షణాలను, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, మరియు మీ పొగాకు వ్యసనాన్ని నిరోధించేందుకు సహాయపడే సల్ఫర్ సమ్మేళనాలను కూడా కలిగి ఉంటుంది. నిమ్మ రసంతో, ఎండబెట్టిన అల్లం ముక్కలను చిన్న ముక్కలుగా చేసి, నల్ల మిరియాలుతో కలిపి తీసుకోవడం ద్వారా పొగాకును దూరంగా ఉంచవచ్చు.5. గ్రీన్-టీ లేదా బ్లాక్-టీధూమపానం చేసేవారిలో క్రమం తప్పకుండా గ్రీన్ టీ లేదా బ్లాక్ టీ త్రాగే వారిలో , తీసుకొనని వారితో పోలిస్తే ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఒక అధ్యయనం వెల్లడించింది. తేయాకులోని అధిక సాంద్రత కలిగిన కాటేచిన్ ఫ్లేవనాయిడ్ అని పిలిచే ఒక ఫైటోకెమికల్ సమ్మేళనం కారణంగా ఇది సాధ్యమవుతుందని పరిశోధకులు కనుగొన్నారు. ఫ్లేవనాయిడ్లు అనామ్లజనకాలుగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ యొక్క పనిని నిరోధిస్తాయి.6.విటమిన్-సి రిచ్ ఫుడ్స్ధూమపానం చేసేవారు ఎక్కువగా విటమిన్-సి లోపంతో బాధపడుతున్నారని అనేక పరిశోధనల సారంశం. ఎందుకంటే ఫ్రీరాడికల్స్ ను నిరోధించడానికి విటమిన్-సి ఎక్కువ అవసరం. నేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ ప్రకారం, ఒక రోజులో కనీసం 35 మిల్లీగ్రాముల విటమిన్-సి ను తీసుకోవాల్సిన అవసరం ఉంది. విటమిన్-సి లోపం గుండె జబ్బులు, కంటి లోపాలు మరియు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.7. ఆహారంలో గోధుమ జెర్మ్ చేర్చుకోవడంఒక వారం పాటు సిగరెట్ల నుంచి పక్కకు వైదొలిగినప్పుడు విటమిన్-ఈ తీసుకోవడం మూలంగా వారి రక్త నాళాల పనితీరు మెరుగుపడిందని ఒక ప్రముఖ అధ్యయనం వెల్లడించింది. గోధుమ జెర్మ్, బాదం, పొద్దుతిరుగుడు విత్తనాలు, గుడ్లు, మరియు ఆకుకూరలు వంటి విటమిన్- ఇ రిచ్ ఆహారాలు తినడం వల్ల గుండె జబ్బుల అవకాశాలు క్రమంగా తగ్గుముఖం పడుతాయి.8. క్రూసిఫెరస్ కూరగాయలుఈ కూరగాయలు ఐసోథియోసైనయాట్స్ యొక్క సహజ మూలం అయినందున, ధూమపానం వలన కలిగే ఊపిరి తిత్తుల కాన్సర్ లక్షణాలను కూడా క్రమంగా తగ్గించగలదని తేలింది. ఈ క్రూసిఫెరస్ కూరగాయలలో ఉండే ఐసోథియోసైయానేట్స్ అనే సమ్మేళనం క్యాన్సర్ కణాల అభివృద్ధి, పెరుగుదల మరియు వ్యాప్తిని నిరోధించగలిగేవిలా ఉంటాయి. కాలీఫ్లవర్, క్యాబేజీ, కాలే, బ్రోకోలీ, ముల్లంగి, బోక్ చోయ్ వంటి క్రుసిఫెరస్ కూరగాయలు మార్కెట్లో విరివిగా లభ్యమవుతున్నాయి.మన ఆరోగ్యం మన చేతులలో ఉన్నందున మనందరం "యాంటీ టొబాకో" ఉద్యమంలో భాగస్వామ్యం అవుదాము

# ఆశ్రమంలో విద్యార్థి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ముక్కా శిరీష రెడ్డి

### మానవత్వం చాటుకున్న యువ మహిళా నాయకురాలు





రైల్వే కోడూరు నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 31ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి గారితనయులు యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి గారిశ్రీమతి శ్రీ ముక్క శిరీష రెడ్డి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చేరుకొని ఆశ్రమంలోని విద్యార్థి అభిరామ్ పుట్టినరోజు వేడుకలలో కేక్ కట్ చేసి కేక్ చిన్నారులకు దివ్యాంగులకు వృద్ధులకు ఆప్యాయంగా పంచి పెట్టిన అందరికీ తినిపించిన మంచి మనసున్న యువ నాయకురాలు ముక్కా శిరీష రెడ్డి అంతకుముందు ప్రత్యేక దీవెనలు అందించిన రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మి దంపతులు ప్రత్యేక దీవెనలు అందించి గొప్ప విద్యావంతులు అవ్వాలని విద్యార్థి చదువులకు మా వంతు సహాయం ఉన్నత విద్య అభ్యసించే వరకు ఉంటుందని భరోసా ఇచ్చారు ముక్క రూపానంద రెడ్డి గారి తనయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం అన్నదానం అభివృద్ధి కొరకు మా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి గారి తనయులు ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ముక్కా సాయి వికాస్ రెడ్డి శ్రీమతి తెలుగుదేశం పార్టీ యువ మహిళా నాయకురాలు శ్రీమతి శ్రీ ముక్కా శిరీష రెడ్డి జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలోని చిన్నారులకు దివ్యాంగులకు వయో వృద్ధులకు, వారి చేతులు మీదుగా ప్రత్యేక భోజనాలను వడ్డించి ప్రత్యేకమైన పండ్లను ప్రతి ఒక్కరికి అందించి మానవత్వం చాటుకున్నారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా ముక్కారూపానంద రెడ్డి , ముక్కా వరలక్ష్మి రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి, ముక్కా శిరీష రెడ్డి, మరియు రూపానంద రెడ్డి గారి ప్రథమ కుమారుడు ముక్క సాయి విశాల్ రెడ్డి దంపతులు జీవితకాలమంతయు ఆయురారోగ్యాలతోనూ ,అష్ట ఐశ్వర్యాలతోనూ, సుఖసంతోషాలతోనూ భోగభాగ్యాలతోనూ వర్ధిల్లాలని జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేకమైన కృతజ్ఞతలు ద్వారా తెలిపారు.కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా వర్గాలకు అతీతంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించిన గొప్ప మనసున్న గొప్ప మానవత్వం చాటుకున్న ముక్కా. రూపానంద రెడ్డి గారి కుటుంబం ప్రతి ఒక్క పేద విద్యార్థిని ప్రతి ఒక్క పేద వృద్ధులను ఒక్కొక్కరినిగా విచారించి వివరాలు తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ యువ మహిళా రాష్ట్ర నాయకురాలు ముక్కా .శిరీష రెడ్డి వారి వెంట , సుమారెడ్డి మరియు వారి అభిమానులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో సందర్శించారు

# ఓట్లలెక్కింపు ప్రక్రియ పూర్తయ్యేవరకు సంబంధిత అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

### కౌంటింగ్ హాలులోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు.

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్.





జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 31 ఏలూరు,మే,31:జిల్లాలో జూన్ 4వ తేదీన నిర్వహించే ఓట్లలెక్కింపు ప్రక్రియ పూర్తయ్యేవరకు సంబంధిత అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక సర్. సి.ఆర్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జూన్ 4వ తేదీన నిర్వహించే ఓట్ల లెక్కింపుకు సంబందించి ఓట్ల లెక్కింపు కేంద్రంలో విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి కేటాయించిన విధులను వారు ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సకాలంలో ఫలితాల రిపోర్టింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓట్లలెక్కింపురోజు ఉదయం 6.00 గంటల కల్లా కౌంటింగ్ సిబ్బంది కౌంటింగ్ కేంద్రానికి హాజరు కావాలని, దూర ప్రాంతాలవారయితే ముందురోజే వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూమ్స్ నుండి కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, కౌంటింగ్ హాలుకు పంపడంలో అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. కౌంటింగ్ హాలులోకి పోటీలోవున్న అభ్యర్థి లేదా వారి ప్రధాన ఏజెంట్లో ఒకరిని మాత్రమే అనుమతించబడుతుందన్నారు. కౌంటింగ్ హాలులోకి సెల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు. ప్రతి కౌంటింగ్ హాలు వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని పర్యవేక్షక అధికారిగా నియమించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన ప్లానింగ్ ను అమలు చేయాలన్నారు. కౌంటింగ్ హాలు పరిధిలో 1 నుంచి 2 కిలోమీటర్ల మేర ఎక్కడా ఎక్కువ జనసమూహం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమీపంలోని కళ్యాణమండపాలు, తదితరాలపై నిఘా ఉంచాలన్నారు. ప్రతి కౌంటింగ్ హాలు వెలుపల అగ్నిమాపక పరికరంతోపాటు ఫైర్ మేన్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా కౌంటింగ్ సెంటరు వద్ద రెండు షిఫ్టులతో కూడిన వైద్య బృందాలను ఏర్పాటు చేయడంతోపాటు మూడు అంబులెన్స్ లను సిద్దంగా ఉంచాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా జనరేటర్లను నిర్వహించాలన్నారు. లెక్కింపు కేంద్రంలో విధులు నిర్వర్తించే సిబ్బందికి సంబంధించి ర్యాండమైజేషన్ జూన్ 3వ తేదీన నిర్వహించి సంబంధిత శిక్షణ అందించాలన్నారు. కౌంటింగ్ పూర్తయిన పిదప ఈవిఎంలకు సరైన రీతిలో సీళ్లు వేసి, తిరిగి వాటిని జిల్లా కేంద్రంలోకి తరలించే ఏర్పాటు చేయాలన్నారు. మీడియా పాయింట్ వరకు మాత్రమే ఎన్నికల కమీషన్ జారీచేసిన గుర్తింపు కార్డుకలిగిన పాత్రికేయులకు సెల్ ఫోన్ అనుమతించబడతాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఈవిఎంలను జూమ్ చేసి చిత్రీకరించేందుకు అనుమతించబడవన్నారు. నిర్ధేశిత ప్రాంతంనుంచే కవరేజి చేసుకోవల్సి వుంటుందన్నారు. నిర్ధేశించిన ప్రవేశ మార్గంలోనే కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు కౌంటింగ్ హాలుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి సంబంధించి అల్పాహార, భోజన ఏర్పాట్లలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, అధనపు ఎస్పీ స్వరూపరాణి, ఐటిడిఎ పివో యం. సూర్యతేజ, డిఆర్ఓ డి. పుష్పమణి, రిటర్నింగ్ అధికారులు ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీ శంకరి, కె. భాస్కర్, కె. అద్దయ్య, యం. ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.




## భారత్‌కు లక్ష కిలోల బంగారం.. 33 ఏళ్లలో ఇదే తొలిసారి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల బంగారంపై భారీ కొనుగోళ్లు చేసింది. అలాగే, సెంట్రల్ బ్యాంక్ బ్రిటన్‌లో కొనుగోలు చేసిన 100 టన్నులకు పైగా బంగారాన్ని భారత్‌లోకి తరలించింది. వంద టన్నుల బంగారాన్ని దేశీయ ఖజానాలో చేర్చింది. అయితే 33 ఏళ్ల తర్వాత సెంట్రల్ బ్యాంక్ తన నిల్వల్లో ఇంత భారీగా బంగారాన్ని డిపాజిట్ చేయడం ఇదే తొలిసారి..రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల బంగారంపై భారీ కొనుగోళ్లు చేసింది. అలాగే, సెంట్రల్ బ్యాంక్ బ్రిటన్‌లో కొనుగోలు చేసిన 100 టన్నులకు పైగా బంగారాన్ని భారత్‌లోకి తరలించింది. వంద టన్నుల బంగారాన్ని దేశీయ ఖజానాలో చేర్చింది. అయితే 33 ఏళ్ల తర్వాత సెంట్రల్ బ్యాంక్ తన నిల్వల్లో ఇంత భారీగా బంగారాన్ని డిపాజిట్ చేయడం ఇదే తొలిసారి. అంటే భారత్ కొనుగోలు చేసిన బంగారం ఇకపై ఇంగ్లండ్ ఖజానాలో నిలిచిపోనుంది. బదులుగా, ఇప్పుడు అది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యాలెట్లలో ఉంచనుంది.డేటా ప్రకారం.. మార్చి చివరి నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద 822.1 టన్నుల బంగారం ఉంది. ఇందులో 413.8 టన్నుల బంగారాన్ని రిజర్వ్ బ్యాంక్ విదేశాల్లో ఉంచింది. అదే సమయంలో గత ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ తన నిల్వలకు 27.5 టన్నుల బంగారాన్ని జోడించింది. ఇలాంటి పరిస్థితుల్లో విదేశాల నుంచి ఆర్‌బీఐ ఇంత మొత్తంలో బంగారాన్ని ఎందుకు కొనుగోలు చేస్తుందన్న ప్రశ్న తలెత్తుతోంది.భారతదేశం విదేశాల నుంచి బంగారాన్ని ఎందుకు కొనుగోలు చేస్తోంది?విదేశాల్లో నిల్వ ఉన్న బంగారాన్ని ఆర్‌బీఐ క్రమంగా తగ్గించి భారత్‌కు తీసుకువస్తోంది. భారతదేశం తన బంగారాన్ని తిరిగి తీసుకువస్తోంది. తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి భారతదేశానికి మరింత బంగారం అవసరం. దేశంలో బంగారం నిల్వలు పెరగాలని, బంగారాన్ని తమ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని భారత్ కోరుకుంటోంది.



## విడాకులతో వచ్చిన డబ్బుపై పన్ను చెల్లించాలా? నియమాలు ఏం చెబుతున్నాయి?

విడాకుల ద్వారా పొందే డబ్బుపై పన్ను విధించబడుతుందా లేదా అని తెలుసుకునే ముందు భరణం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. విడాకుల తర్వాత భర్త భరణం కోసం భార్యకు ఇచ్చే మొత్తాన్ని భరణం అంటారు. హిందూ వివాహ చట్టం ప్రకారం.. విడాకుల తర్వాత జీవితానికి సంబంధించి భార్యకు కోర్టు శాశ్వత భరణాన్ని మంజూరు చేస్తుంది. చాలా సందర్భాలలో..కికెట్ ప్లేయర్ హార్దిక్ పాండ్యా, అతని భార్య నటాషా విడాకుల వార్త ఈ రోజుల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ జంట విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారని, హార్దిక్ భార్య నటాషా కూడా విడాకులకు బదులుగా ఆస్తిలో 70 శాతం వాటాను కోరినట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో షోయబ్, సానియాల విడాకుల విషయం కూడా చర్చనీయాంశమైంది. హార్దిక్- నటాషా విడాకుల వార్తలు ఇంకా అధికారికంగా ధృవీకరించబడనప్పటికీ, అలాంటి విడాకుల కేసులు కూడా ఆదాయపు పన్ను పరిధిలోకి వస్తాయి. విడాకుల ద్వారా పొందిన డబ్బుపై కూడా పన్ను చెల్లించాలా వద్దా అనే ప్రశ్న తలెత్తుతుంటుంది. అయితే దానిపై ఎంత పన్ను విధించబడుతుంది?భరణం అంటే ఏమిటి?విడాకుల ద్వారా పొందే డబ్బుపై పన్ను విధించబడుతుందా లేదా అని తెలుసుకునే ముందు భరణం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. విడాకుల తర్వాత భర్త భరణం కోసం భార్యకు ఇచ్చే మొత్తాన్ని భరణం అంటారు.